

చందమామ
పిల్లల మాసపత్రిక
OCT. '47



Chandamama Oct. 47

Photographed by Marcus Bartley



భరణీ వారి

# రత్నమాల

Studio NEWTONE

Direction RAMAKRISHNA Story Dialogues & Songs SAMUDRALA Music SUBBARAMAN

Dances V

**BHARANI PICTURES, T. Nagar, MADRAS.**

# సంచారి

**తెలుగు వారపత్రిక**

ఆంధ్రదేశానికి సంబంధించిన సమగ్రవార్తలను వారం వారం ప్రకటించి తద్వారా ఆంధ్రజాతిని ఐక్యపరిచే ఆశయంతో సంచారి అక్టోబరులో వెలువడుతుంది. వేడివేడి వార్తలను మాకు అందించి ఆంధ్రసోదరులు మా ఉద్యమానికి సహకారం ఇవ్వాలని మా ప్రార్థన.

అధిప:

37, ఆచారప్పన్ వీధి — జి. టి. మద్రాసు

---

స్త్రీకి సంతానం సహజమైన కోరిక



# లోధ్ర

**దానిని సఫలత నొందిస్తుంది:**

లోధ్ర అంతటా దొరుకును

కేసరికుటీరం లిమిటెడ్

మదరాసు

---



# WE WANT STAR OF INDIA PENCILS!

*For Work On The 1st*

AVAILABLE FROM ALL DEALERS

**MADRAS PENCIL FACTORY—MADRAS**

మదరాస్ పెన్సిల్ ఫ్యాక్టరీ :: మదరాస్

## చదువుకోండి


| | | | |
|---|---|---|---|
| భోగి - తంత్రాళ్వకత్తె | .... 6 | పక్కతావ | .... 33 |
| చందమామ ఆత్మకథ | .... 7 | తెనాలి రామలింగం | .... 38 |
| ఆయూరిశైశవ-విగ్నేశుయాదవ్మ | 10 | లోకపీకుడుగారు | .... 42 |
| బందరామడు | .... 13 | రామచిలుక | .... 46 |
| పెయ్యం ఆదుస్త | .... 17 | సుందరేశయుక్తి | .... 48 |
| కాకమ్మకొక్క కథ | .... 21 | బొంపాటలు | .... 52 |
| గుగ్గిళ్ళ పాటలు | .... 24 | ఆ రాత్రి (పోటీవ్యాసం) | 54 |
| తంత్రీ కొడుకులు | .... 29 | చందమామ పజిల్ | .... 56 |


ఇంకా, ఇంకా, ఎన్నో!

---


సాలు చందా 5-0-0 | **చందమామ** | విడి ప్రతి 0-6-0

పిల్లల మాసపత్రిక


చందమామలో పిల్లల రచనలూ, పిల్లల ఫోటోలూ ప్రకటిస్తాము. చక్కని ఫోటోలు కార్డు సైజులో తీయించి 0-0-9 స్టాంపుతో పంపాలి. ఫోటో ప్రకటిస్తే ఉంచుకుంటాము. లేకపోతే తిప్పిపంపుతాము. అచ్చుపడని రచనలు తిరిగి కావాలంటే కవరుమీద తమ అడ్రసు రాసుకుని స్టాంపు అంటించి, వ్యాసంతోపాటే మాకు పంపాలి. లేకపోతే మేము తిప్పి పంపలేము. ఉత్తర ప్రత్యుత్తరాలు పెంచి లాభముండదు. ఈ విషయాలు ముఖ్యంగా గమనించి మాకు సహాయపడమని మా ప్రార్థన.


ఆఫీసు :

87, ఆచారప్పన్ వీధి : మద్రాసు 1






పిల్లల మాసపత్రిక

సంపుటి 1 | 2 అక్టోబరు 1947 | సంచిక 4




# బాలకుల దీవెనలు బ్రహ్మ దీవెనలు!

పాపలూ!

అక్టోబరు రెండు గాంధీ తాతయ్య పుట్టినరోజు. ఆనాడు మనదేశమంతటా ఉత్సవాలు జరుపుకుంటారు. గాంధీ మహాత్ముడు చిరంజీవికావాలని అందరూ కోరుకొంటారు. కాని అవి పెద్దల కోరికలు, ప్రార్థనలు. పిల్లల దీవెనలు కావు. గాంధీ తాతయ్యగారు నూట ఇరవై అయిదు ఏళ్లు బ్రతకాలనివుంది. మీ బాలకులంతా కలిసి ఏకగ్రీవంగా గాంధీ తాతయ్యను దీవించండి. ఆయన నూట పాతిక ఏళ్లు బ్రతుకుతారు. వారికోరికా యీడేరుతుంది, మనదేశానికీ మేలు చేకూరుతుంది.

చందమామ

# భోగి - ఉండ్రాళ్ల తద్దె

శ్రీ భానుమతీదేవి

భోగిపండుగనేడు ముత్యాలతల్లి
వేగమే గోరింట పెట్టుకోవమ్మ
చిన్నారి చేతిలో శ్రీకారమిడుదు
పాదాలగోరింట పారాణిపెడుదు
చిట్టిముట్టాడితే శ్రీకారమిడను
బాపురముండేను పారాణియిడను
పసితల్లి అరచేయి పగడాలరేకు
చిటితల్లి పాదాలు చెంగల్వపూలు
అదరిపడకండమ్మ అదరిపడకండి
అంతలో నేపండు అమ్మాయిచేయి



★

ఉండ్రాల తద్దాయె, యివ్వాళమనకు
ఊగవే ఉయ్యాల మాయమ్మనీవు;
ఉయ్యాలలో నీవు వూగకుంటేను
ముసలిమొగుడబ్బునే మురిపెములతల్లి
తద్దెపండుగనేడు ప్రొద్దెక్కెనమ్మ
నిద్దురలేవిరా నాముద్దుతల్లి!





# నా ఆత్మ కథ

చందమామ

"జయాస్తు జయీభవ! దిగ్విజయీ భవ!" అంటూ మీరంతా రంగురంగుల విల్లంబులు పట్టుకొని దసరా పండుగకు బయలుదేరుతారు. మీలో ప్రతివారు కొత్తబట్టలు తొడుక్కుంటారు. ఎన్నడూ బడికి వెళ్లనివాళ్లకూడా ఆ పండుగకైనా తప్పకుండా బడికి వెళ్తారు. ఎంత మొద్దబ్బాయికైనా "ధర సింహాసనమై" అన్న పద్యం వస్తుంది. లేదా, "అయ్యవారికిచాలు అయిదు వరహాలు, పిల్లవాండ్రకు చాలు పప్పు బెల్లాలు," అన్న రెండు చరణాలైనా పట్టుబడుతాయి.

దసరా పండుగ వస్తున్నది అనగానే మీలో చాలమంది కోలాటపు కర్రలు, విల్లంబులు, కోతులు సంపాదించటానికి ఇంట్లో ఎంతైనా గోల చేస్తారు. గులాములోవేసే తుంగగడ్డం కోడికోసం మీరు ఎన్ని తంటాలైనా పడుతుంటారు.

"మామయ్యా, యివి ఎప్పటి సంగతులు?" అని బస్తీ కుర్రవాళ్లు నన్ను వెక్కిరించవచ్చును. వాళ్ళకు నేను చెప్పగలిగింది ఒక్కటే. పల్లెటూళ్ళలోని వీధుల్లోకు ఒకసారివెళ్ళి చూచిరమ్మంటాను. ఈ రోజులకూడా కోలాటాలు కనిపిస్తాయి. పిల్లల దిగ్విజయ నారాలతో వీధులు దద్దరిల్లుతుంటాయి. ఇంత కోలాహలం ఎందుకు జరుగుతున్నదో, మనవాళ్ళు దసరా పండగ ఎందుకు చేస్తున్నారో మీకు తెలుసునా?

మహర్నవమినాటికి నావలు వెనుక

ఎక్కిపోతాయి. శరదృతువు ప్రారంభమౌతుంది. ఆకాశంలో నీలమేఘాలు కనిపించవు. దూదిపింజలలాగా తెల్లమబ్బులు అక్కడక్కడ ఉంటాయి. రాత్రింతలు వెన్నెల అప్పుడేపిండిన ఆవుపాలలాగా ప్రసరిస్తూ ఉంటుంది. ఉరవటుండదు. చేలు పైరుపచ్చంతో నిండి కళకళలాడుతుంటాయి.

పరరాజ్యంమీదికి దండెత్తటానికి ఇదే మంచి అదను. సైన్యాలతో తరలిపోవటానికి వానలు వాగులు అడ్డురావు. నదులు ఏళ్ళు సన్నగిల్లి ఉంటాయి. అందువల్ల తేలికగా దాటిపోవచ్చును. సేనకు కావలసిన ఆహారపదార్థాలు తేలికగా లభిస్తాయి. రెండు మూడు నెలలపాటు యుద్ధాలుచేసి జయించేనాటికి చేలు విరగపండి ఉంటాయి. శత్రువుల ధనధాన్యాలు అప్పుడు తేలికగా దోచి తెచ్చుకోవచ్చును. ఈ వీలును చూచుకొనే పూర్వంరాజులు విజయదశమినాడు దిగ్విజయ యాత్రకు బయలుదేరేవాళ్ళు. పూర్వం శ్రీరామచంద్రుడు రావణుని మీదికి ఈ ముహూర్తాననే దండెత్తి వెళ్ళాడు. విరటుని గోవులు కాజేసిన కౌరవులమీదికి అర్జునుడు ఈ దశమి నాడే బయలుదేరి దారిలో జమ్మిచెట్టు మీద దాచిన గాండీవం పుచ్చుకొన్నాడు. అందుకనే మనం విజయదశమినాడు శమీ (జమ్మి) పూజ ఆయుధపూజ జరుపుతాము.

ప్రజలలో ధైర్యశౌర్యాలను పెంపొందించటానికి, మనపెద్దలు మహార్నవమి ఉత్సవాలు జరుపుతున్నారు. ఈ సంప్రదాయం మన దేశమంతటా ఉంది. ఈ సంగతి మీరు మరచిపోరాదు. మనకు స్వాతంత్ర్యం వచ్చింది. ఈ రోజుల్లో ఎవ్వరితో యుద్ధంచేయనిమాట నిజం. మనకు మనమే రాజులం. మనకు మనమే ప్రజలమన్న మాట నిజం. అయినా యీ సంప్రదాయాన్ని మరచిపోగూడదు. అసత్యం అధర్మంతో పోరాటం మనకుఉండనే ఉంది. ఇవి ఎప్పటికప్పుడు కొత్త కొత్త అవతారాలెత్తి మనమీద దండయాత్ర చేస్తుంటాయి. అందువల్ల మనం సిద్ధంగా ఉండాలి. మన ధైర్య సాహసాలు పెంపొందాలి. ఇది జ్ఞాపకం ఉంచుకొని విజయదశమి జరపండి.





ఓ భారతీయుడా ఓ ఆంధ్రవీర !
మనజాతి యుగాల్లు మరువబోకోయి
మనవారి శౌర్యమ్ము మరచిపోకోయి!
వర్తకమ్మునకని పాశ్చాత్యులిటకు
విచ్చేసి కోటలు పెట్టించినారు
అదినుండి మనవార లణచివేయుచును
ఆత్మీయులగుచును అచ్చికాలాడి
నమ్మించి వంచించి వారయా దొరలు
సేనల విడివిడిగా చేరంగనీక
క్రమముగా దేశమ్ము కాజేసినారు.
అధికార మీరీతి అన్యాయమంత
జాతీయవృత్తుల నణచుచుండినారు
రాణివాసములోని రత్నాలురాసులు
బంగారుమకుటాలు వైదీనారములు
సీమకుబంపి స్త్రీమర్దనాల
మరమూలు కట్టిలు మనదేశమందు
నుర్పించినారయా కొల్లలుగను
మనవారి సరకులు మనదేశమందే
అమ్ముడుపోకుండ అడ్డినారు
కప్పముల్వాలు సేయు పాటిలవిరిచి
చేతివృత్తులవారు ఖేదించినారు
జాతిచిహ్నములు చెప్పె సంస్థలన్నిటిని
మూసి వేయించిరి మోమాటలేక
ఆరంభదినముల పరిహరించిరిగ
సేద్యంపుగావులు చెడిపోయె నైన

ఎంత పెట్టుకొన్నను మారివున్నారె
ఉండిన ఉన్నైన బ్రతుకంతకుండ
చెర్పించినారయా సీమకు దొరలు
ఇట్టి తంత్రాలతో ఈ దేశ మెల్ల
అల్లకల్లోలమై అగపైపోయె
తామ దేవతిరంత కష్టాలకెల్ల
ఆయూళుమంచియు ఈసూళుదాక
వైతికశ్లాఘతో కారకుల్లెనది
అజ్ఞాన రాశిని ఆవహించినది
ఏమూలకూలినా ఏమ్మ్యుబాధ్యులు
అదినుండి మనవార లల్లాడినారు
మనమూలాల నెంతో బ్రష్టిపోయారు
ఎటువంటిదేశాన కెటువంటిగతులు!
ఎటువంటి జాతికి ఎట్టిఅవస్థలు!
ఎటువంటి సంస్కృతి కెట్టి దుస్థితి!
అనుచు లోలోపలే అంతటిల్లారు
పారతంత్ర్యమువల్ల ప్రబలు దుష్టితి
దూరలవాదర పారద్రోలగవలె
ఉగతిపోవయ్య ఉగదలేదు
మనజాతి కింకను మనుగడ లేదు
ఒకరొకరుల నెత్తురుమునంగాక
ముక్కువలె మారుతు పొలయుచుండాక
ఉప్పొంగిన కృపాణముల దింపబోము
భారతమాత నే పాదముల్లోన
అని ప్రతిజ్ఞలు చేసి ఆరా మాన్నిండా

ఎందరైన వీరులు చక్కని ఆంగ్లేయు
సేనల నెదిరించి చెండాడినారు
పోరాట మీరీతి ఘోరమ్ముగాను
సాగించుచున్నంత శౌర్యమ్ముదొల్ల
చేతులేడిచూచినంచు ఎల్లదొరలంద
స్వార్థంబుకోరిన సంస్థానపతులు
దేశగౌరవమైన ధిక్కరించుచును
స్వాతంత్ర్యభాగ్యమ్ము సమకూడునంతగ
యుద్ధమ్ము చేసిరి ఒకరితో కలిసి
దానితో మనవారి తంత్రాలు చెడెను
జాతీయదోహల సన్నాహమంగా
మనలకు దేశమ్ము స్వాధీనమయ్యె
నాటి స్వాతంత్ర్య సమరమ్ములోను
ఎందరున్నారు ఇంగ్లీషువారో
చెప్పలేని చరిత్ర చిన్నాభిన్నమది.
ఆపైని యుగాల్లు అన్నిన్ని కావు
దారిద్ర్య దేవత తాండవమాడె
[illegible]
ఇదినుండి మనవార లేర వైరిని
కాంగ్రెస్సు పేరుతో ఘనమైన సంస్థ
స్థాపించినారయా జాతికి దీప్తి
స్వాతంత్ర్యమని ప్రజ ఏరుపులెత్తె
ఈదేశమంతయూ మారుదియున్నారు
హోరాయించి పెద్దలు మార్చుచున్నారు
తిప్పలై పన్నెండు ఓర్చుకొన్నారు
కాంగ్రెస్సు పక్షాలు గాంధీకి [illegible]
విజయాని పోల్చగా [illegible]
పూరించె శంఖమ్ము బాపూజీ బాపూ

దానితో ఉప్పొంగి దర్పమ్ము పెరిగి
తంటోపకరణాలు తరలిరినులు
సింహగర్జనలంత చెలరేగిపోయె
స్వాతంత్ర్య కాంక్షతో కల్గించురికలు
లాఠీదెబ్బలతో [illegible] నిండె
దేశాభిమానముల్ తెప్పునై లేచె
ఆవిధ్వంశకారుల ఆయువుల్ క్రుంగి
ఆంగ్లేయపాలకు లట్టులుగుచు
అడ్డసెన్నాల కట్టలాడించినారు
ఊరకే కొందరు నురిశినారు
బలవంతగా ఊపలు వధించినారు
కలవారి యాస్తులు కాల్పులుగాన్నారు
అన్ని దేశములను ఆయుమాత్రమైన
జాతీయభావమ్ము నణచిపోదమ్మ.
అసహాయ శూరులు శక్తియుతులు
గాంధీమహాత్ముండు శాంతికోరుచును
జాతీయమానులు సమకూర్చిరాజాక
న్యాయశక్తియుక్తుల నడిపించినారు
శాంతమ్ముగా పోరు సాగించినారు
ఆ ఆహింసావిధి గాలి దేశములు
పులకించి చూచెరా తలయూచి మెచ్చె
జాతీయదూతల శౌర్యంబుకోర
తంత్రియున్నారు విదేశీయప్రభువు
సాగెరా యీరీతి స్వాతంత్ర్యరథము
ఎగరేరా మనకెంప ఎర్రకోట
కనులార చూచెనారి కనుగొమ్మునిత్య
తేకేలు కొట్టెరా దేశమ్ము [illegible]
ఎలుగెత్తి పాడరా [illegible]

## నవ్వు

పక్కున సూర్యుడు నవ్వారంటే
పట్టపగలు ఈ లోకమును,
పక్కున చంద్రుడు నవ్వారంటే
చల్లని వెన్నెల జగమంతా,
ఫక్కున పాపడు నవ్వారంటే
పరమానందం మీకూ నాకూ,
అవునా కాదా అలివేణి!

సి. వాణి, బెజవాడ.

★



★

## ఉండాలోయ్ ఉండాలి

కె. వరలక్ష్మమ్మ

పిల్లలకు పలక
తాతకు పిలక
మంచానికి నులక
ఉండాలోయ్ ఉండాలి!

రైతుకు దొడ్డు
బిడ్డలకు ముద్దు
కొంటెకు గుద్దు
ఉండాలోయ్ ఉండాలి!

వేషానికి విగ్గు
బిడ్డలకు ఉగ్గు
స్త్రీలకు సిగ్గు
ఉండాలోయ్ ఉండాలి!

మేడకు మెట్లు
నీడకు చెట్లు
పొలమునకు గట్లు
ఉండాలోయ్ ఉండాలి!

కాఫీకి కప్పు
కాలికి చెప్పు
కూరకు ఉప్పు
ఉండాలోయ్ ఉండాలి!




శృంగారం మేష్టారు క్లాసునంతా బెంచీ ఎక్కించినరోజునుంచి కొందరు రాకి పిల్లకాయలు రోజూ ఎక్కడినుంచో నల్లుల్ని తెచ్చి మేష్టారి బల్లమీదనో కుర్చీమీదనో వేస్తూ ఉండేవారు. నేను మాత్రం వీళ్ళతో ఎన్నడూ కలవలేదు. వాళ్ళంతా రెండో క్లాసులో పూర్వవిద్యార్థులు, పాతకాపులు.

ఓరోజు మేష్టారి మెడవట్టికింద పోతంత నల్లి పాకుతూ కనిపించింది. దాన్ని పట్టుకుని తీసేద్దామని నేను చప్పున వెళ్ళాను. అది బాగా నెత్తురు పోసుకుని తెగబలిసి ఉంది. నేను పట్టుకోగానే ఆనల్లిపోతు బుడగపిచ్చినట్టు పిచ్చింది. దాని నెత్తురు మేష్టారి తెల్లని మెడవట్టికింద ఎర్రగా చిమ్మింది. "మేష్టారూ, మీ మెడవట్టినిండా నెత్తురండీ, సార్," అని ఒక కుర్రాడు కేక పెట్టాడు. మేష్టారు వెంటనే జేబులో నుంచి చిన్న అద్దంతీసి చూసుకున్నారు. అప్పుడప్పుడూ అద్దంలో తన అందచందాలు చూసుకోవటం మా మేష్టారికి అలవాటు. అద్దంలో ఆయనకు నెత్తురు మరక కనిపించింది. వెంటనే బెత్తంతో మేష్టారు నావీపుమీద దాషామర్గా వాయించారు.

"నన్నెందుకండీ కొడతారు? నేను నల్లిని తీయబోయాను గాని మీకొళ్ళా పాడుచెయ్యాలని నా ఉద్దేశంకాదు," అని మొరపెట్టా.

నోరు తెరిచినందుకు మరో రెండు దెబ్బలు కొసరు వడ్డించి మేష్టారు నన్ను క్లాసులోనుంచి బయటికి పంపించారు. నేను నేరుగా హెడ్డుమేష్టారి దగ్గిరికి వెళ్ళా. జరిగిందంతా ఆయనతో చెప్పా. అంతా విని ఆయన నన్ను క్లాసుకు

తిరిగి వెళ్ళమన్నారు. ఈలోపుగా ప్యూనువచ్చి హెడ్డుమేష్టారు రమ్మంటున్నారని మా శృంగారం మేష్టారితో చెప్పాడు. ఆయన హెడ్డుమేష్టరు దగ్గరకెళ్ళి వచ్చినతర్వాత తిరిగి నన్నాయన బయటికి వెళ్ళమనలా.

ఇది జరిగినప్పటినుంచీ నాకు క్లాసులో సున్నా మార్కులే. ఎంత కష్టపడి చదివినా, ఎంత కష్టపడి లెక్కలు చేసినా క్లాసులో సున్నాలు తప్పలేదు. మిగతా పిల్లలకి లెక్కల్లో పదికిపదీ, ఎనిమిదీ, తొమ్మిదీ మార్కులొచ్చేవి. నాకు మటుకు సున్నాలే. లెక్కలు వాళ్ళు చేసినట్టే నేను చేసేవాణ్ణి, కాని మార్కులు మాత్రం వచ్చేవి కావు. క్వార్టర్లీ పరీక్షలోనూ, అర్ధసంవత్సరం పరీక్షలోనూ కూడా నేను తప్పాను. ఈ రెండోక్లాసు ఎట్లా పాసవుతానురా భగవంతుడా అని నాకు దిగులుగా ఉండేది.

•  •  •

జమీందారుగారబ్బాయి కిష్టుడికి శృంగారం మేష్టారు ప్రయివేటు చెప్పేవారు. మూడోక్లాసులో మూడు దండయాత్రలుచేసి కిష్టుడు నాలుగోక్లాసులోకి వచ్చాడు.

వెనక కిష్టుడు నన్ను కాఫీహోటల్లో కూచోపెట్టిన సంగతి మీకు చెప్పానుగా. వాణ్ణి చూసినప్పుడల్లా నా కావిషయం జ్ఞాపకంవచ్చి చాలా సిగ్గుగా ఉండేది. ఎట్లాగైనా కిష్టిగాడికి కాస్త్రీతే త్రేగాని నాకే అవమానం తో పడిపించేది. గోపి గారు బడి వదిలిపోయినతరవాత కూడా కిష్టిగాడు నన్ను చూసినప్పుడల్లా "గోపి గారి గుర్రం!" అంటూండేవాడు.

దసరాలొచ్చాయి. విజయదశమి నాడు పిల్లలచేత నాటకం ఆడించటానికి కిష్టుడు ప్రయత్నాలు ప్రారంభించాడు. నాటకానికి, నాటకం అయినాక టీపార్టీకి ఖర్చవుతుంది. అందుచేత రెండోక్లాసు, మూడోక్లాసు, నాలుగోక్లాసు పిల్లలొకొక్కళ్ళు తలకు బేడ చొప్పున చందా వేయాలన్నాడు. చందాఇవ్వనివాళ్ళకి పార్టీలేదు.

కిష్టుడు నన్ను పిలిచి, "ఒరే, విజయదశమి పండుక్కి కారప్పూసవగైరా అవీ చెయ్యాలి. నీకు చెయ్యటం చాతవునా?" అని అడిగాడు. మా అమ్మా నాన్నా పేదవాళ్ళగనక నేను వంటవాడినని కిష్టుడి అభిప్రాయం కాబోలు.

నేను తడుముకోకుండా, "ఓ, నాకు [illegible] చాతవును. ఇంకా చాలా రకాల వంటలు చేస్తా. డబ్బు నాకిచ్చెయ్యి." అన్నా. వాడు నాకు డబ్బిచ్చి, శృంగారం మేష్టారింటో వంటపాత్రలూ అవీ తీసుకోమన్నాడు.

నేను శృంగారం మేష్టారింటికివెళ్ళి కిష్టుడిచ్చినడబ్బు ఆయనతల్లికి ఇచ్చేశా. మేష్టారితో, "మేష్టారూ, విజయదశమి నాడు మీరు ప్రెసిడెంటుగా ఉండి సహాయం చెయ్యాలని కిష్టుడు చెప్పమన్నాడు," అని చెప్పా.

నేనే పిండివంటలు చేస్తున్నానను కున్నాడు కిష్టుడు. వాడితో నేను అన్నీ ఏర్పాట్లూ జరుగుతున్నాయని చెప్పా.

నాటకం రోజున తానే ప్రెసిడెంటు అనుకుని శృంగారం మేష్టారు చిన్న జమీందార్లా వేషంవేసుకుని వచ్చారు. కాని, పాపం, ప్రెసిడెంటు అయినవాడు హెడ్డుమేష్టారు.

నాటకం అయిపోయిన తరవాత కిష్టిగాడు లేచినిలబడి, "స్నేహితులారా, ఇప్పుడొక చిన్న అల్పాహారవిందు కూడా ఉంది. దయచేసి ఎవరూ వెళ్ళిపోవొద్దు." అని కోరాడు. పిల్లలంతా విందుకోసం కాచుకున్నారు.

పక్కగదిలో చాలాగిన్నెలు తెచ్చి పెట్టా. అన్నిటిమీదా మూతలున్నాయి. కిష్టిగాడు ఆగదిలోకివచ్చి ఒక గిన్నె మీద మూతతీసి చూశాడు. పాపం, గిన్నెలో ఏమీలేదు. ఇంకో గిన్నెమీద మూతతీసి చూశాడు. అందులోనూ ఏమీలేదు. ఏగిన్నెలోనూ ఏమీలేదు. అన్నిగిన్నెలూ ఖాళీ.

"ఏమిటిది?" అని కిష్టిగాడు నన్నడిగాడు.

"నాకుమాత్రం ఏం తెలుసూ? నాకు వంట చాతకాదు. అందుకని నువ్విచ్చిన

